ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -90 పేజీలు - 08 వెల - 04/- శనివారం 11 జనవరి 2025

# నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం..

**నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు**

### రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు

### బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం



గుంటూరు,జనవరి10ఆంధ్ర ప్రగతి :

గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. మిగతాది 2లో...

# సొంతూళ్లకు పయనం...

2లో

- సంక్రాంతికి సొంతూళ్లకు హైదరాబాద్‌వాసుల పయనం...
- టోల్‌గేట్ల వద్ద రద్దీ పండుగకు సొంతూళ్లకు బయలుదేరిన నగరవాసులు
- బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లలో పండుగకు హైదరాబాద్ వాసులు
- పంతంగి టోల్ గేట్ వద్ద బారులు తీరిన కార్లు, ఇతర వాహనాలు




# ఐదేళ్లలో చేయలేని పనులు.. ఆరు నెల్లలో చేసి చూపాం

**కూటమి ప్రభుత్వం ..ప్రభుత్వ విజయం**

**ఈ బలం వల్లనే రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి**

**తిరుమల ఘటనతో సంక్రాంతి సంబరాలకు బ్రేక్**

**గోకులాలను సంరక్షించుకోవాల్సి ఉంది**

**ప్రభుత్వ డెయిరీలను దెబ్బతీసిన జగన్**

**పిఠాపురం పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ వెల్లడి**



కాకినాడ,జనవరి10ఆంధ్ర ప్రగతి :

తనకు పని చేయడం తప్ప విజయం గురించి తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అటువంటి తనకు పిఠాపురం ప్రజలు ఘన విజయం ఇచ్చారని.. తన గాయాలకి పిఠాపురం ప్రజలు మందు వేశారని కొనియాడారు. జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. మిగతాది 2లో...

# క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!



: తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారని వ్యాఖ్య

ఎవరో ఏదో మాట్లాడారని స్పందించాల్సిన అవసరం లేదన్న బీఆర్ నాయుడు

విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్న టీటీడీ చైర్మన్

2లో



2లో

# పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

2023లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

పరువు నష్టం కేసు వేసిన సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్

రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై రాహుల్ గాంధీకి బెయిల్

## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా

# నైపుణ్యగణనకు శ్రీకారం

**స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష**

**జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలని మంత్రి సూచన**

**మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ**

జనవరి10ఆంధ్ర ప్రగతి :



రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా

# వైకుంఠద్వార దర్శనం

**వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం**

తిరుమలలో శోభాయమానంగా పుష్పాలంకరణ

స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



2లో

# చెవిరెడ్డికి హైకోర్టులో షాక్.. క్వాష్ పిటిషన్ కొట్టివేత

పిటిషన్ ను తోసిపుచ్చిన ఏపీ హైకోర్టు

బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డి వ్యాఖ్యలు

చెవిరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు



2లో

# నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని



రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు. కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఐదేళ్లలో చేయలేని పనులు.. ఆరు నెల్లలో చేసి చూపాం

నా గెలుపు ఆంధ్ర ఆత్మ గౌరవం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కావాలి. తిరుమలలో జరిగిన ఘటన బాధ కలిగించింది. సంక్రాంతి కి పిఠాపురంలో ఊరంతా పందిరి వేద్దాం అనుకున్నాను.. కానీ తిరుమల ఘటనతో తగ్గించి చేస్తున్నాను. కుదిరితే దసరా బాగా చేసుకుందాం.' అని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్లు కోసం బుగ్గలు నిమరడం, తల కాయలు నిమరడం కాదు. మీరు పిఠాపురం గెలిపించిన వ్యక్తి గిరిజనులకి రోడ్లు వేయించడానికి పని చేస్తున్నాడు. మనసు మానవ సహజం..రాజకీయాల్లో ఎవరు పెట్టుకోరు. అన్నమయ్య జిల్లాలో గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు దాడి చేశారు. ఏపీ ప్రభుత్వం జీతాలతో బతికిన కుటుంబం నాది.. ఆ రుణం తీర్చుకోవాలి. మా నాన్న మీద దాడి జరిగితే ఎలా స్పందిస్తారో అలా స్పందించాను. 414 గ్రామాలు ప్రజలు డోలిలతో అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వం వేల కోట్లు దుర్వినియోగం చేసింది. ఓట్లు కోసం కాదు.. నాకు లెక్కలు లేవు.' అని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ గుర్రం జాషువా కవిత చదివి వినిపించారు. గత ప్రభుత్వాన్నీ నడిపిన పెద్ద మనుషులకు ఈ ఆరు నెలలు పాలన పట్ల తృప్తి లేదట.. గత ప్రభుత్వం డైరీలను చంపేశారని తెలిపారు. ఏడీబీ రోడ్డును గత ప్రభుత్వం ఐదేళ్లు వదిలేసిందని.. గత ప్రభుత్వం స్కామ్ లలో రికార్డు సృష్టించిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం



అభివృద్ధిలో రికార్డు సృష్టించిందని వెల్లడించారు. పిఠాపురం మండలం కుమారపురంలో కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన మినీ గోకులంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను ఇక్కడి నుంచి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు అని ఈ సందర్భంగా సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశం రుణం తీర్చుకోవాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపు నిచ్చారు. పల్‌ఎలె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అయితే గ్రామాల్లో విధులు నిర్వహించే క్రమంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. తాము అండగా ఉంటామని అధికారులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. నెలల్లో ఏం చేశారని అడిగిన వారికి చెబుతున్నానంటూ .. తాము ఈ కాలంలో 12,500 గోకులాలు నిర్మించామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. భవిష్యత్తులో మరో 20 వేల గోకులాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చి.. ప్రభుత్వ డెయిరీలను చంపేసిందని మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వం గోకులాలపై సైతం దృష్టి పెట్టలేదన్నారు. అయితే గోవులు, గోకులాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. మరోవైపు.. ఈ ఆరు నెలల్లో కూమిటి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైసీపీ అగ్రనేతలు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విధంగా సమాధానమిచ్చారు.

# మరుభూమిలా లాస్ఏంజిల్స్ నగరం

**కాలి బూడిదైన పదివేల ఆవాసాలు**
**సందెట్లో సడేమియాలా లూటర్లు**
**20మంది అరెస్ట్**
**అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం**

లాస్ ఏంజిల్స్,జనవరి10ఆంధ్ర ప్రగతి : ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్జర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి.



ఈ విషయాన్ని ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇక ఆల్టడెనా ప్రాంతంలో నేడు 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మొత్తం 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానించడంతో భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకొన్నాయి. పాలిసాడ్స్‌లో దాదాపు 20 వేల ఎకరాలు, ఈటొన్ ÷ర్ 13,600 ఎకరాలు, కెన్నెత్ ÷ర్, 791 ఎకరాలు, సన్‌సెట్ ÷ర్ 60 ఎకరాలు, హురస్ట్ ÷ర్ 855 ఎకరాలను దహించేశాయి. ఇప్పటికే 1.80 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు ఇదే. ఇప్పటివరకు అక్యూవెదర్ అంచనాల ప్రకారం నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉంటుందని అంచనా వేసింది. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరగడం గమనార్హం. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ తెలిపారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది.
కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది. ఆర్థిక వైఫల్యాలను నుంచి కాపాడుకోవడానికే ఇలా చేసినట్లు పేర్కొంది. తాజాగా ఇప్పుడు అదే ప్రాంతంలో కార్చిచ్చు దాదాపు 5,600 ఇళ్లను కాల్చేసింది. గత మూడేళ్లలో చాలా బీమా సంస్థలు ఈ ప్రాంతాల్లో కవరేజీని తగ్గించేశాయి. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు. ఓ పక్క వేల మంది అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నా.. గాలుల కారణంగా వ్యాప్తి తీవ్రంగానే ఉంటోంది. తరచూ తక్కువ వాటర్‌ప్రెజర్ కారణంగా నీటిని చిమ్మడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైర్ హైడ్రాంట్స్‌లో కూడా నీరు వెంటనే ఖాళీ అవుతుండటం ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్గనైజ్డ్ సెక్టార్లతో పాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం కల్పిస్తున్నామని, ఆ మోడల్‌ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్డ్ వర్కర్లకు డిమాండ్ ఉందని, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షలమంది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఇందుకోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయస్థాయి డిమాండ్‌కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. స్కిల్ సెన్సస్ పూర్తయ్యాక యువతను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తీసుకునేలా చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే స్కిల్ సెన్సస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ డాటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంపీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

జనవరి10ఆంధ్ర ప్రగతి :
పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పుణే కోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2023 మార్చిలో లండన్‌లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యల మీద సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్ పుణేలోని కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసుకు సంబంధించి ఈరోజు రాహుల్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. ఆయనకు రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీకి పూచీకత్తుగా కాంగ్రెస్ సీనియర్ నేత మోహన్ కోర్టుకు హాజరయ్యారు.

# క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!

## : తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

జనవరి10ఆంధ్ర ప్రగతి :
వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ వేళ జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ ప్రమాదంపై క్షమాపణలు చెప్పడంలో తప్పులేదని, క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారన్నారు. ఎవరో ఏదో మాట్లాడారని అన్నింటికి స్పందించాల్సిన అవసరమైతే లేదన్నారు. ఈరోజు తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ... తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. తప్పిదం జరిగిందని, ఎలా జరిగిందనేది విచారణలో వెల్లడవుతుందన్నారు. విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్నారు. ఆ తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే న్యాయవిచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామన్నారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశామని, శనివారం ఉదయం వారి ఇళ్లకు వెళ్లి వాటిని అందజేస్తామన్నారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని తెలిపారు.

# టిక్కెట్ల పెంపునకు ఓకే.. స్పెషల్ షోలకు మాత్రం నో

## హైకోర్టు ఆదేశాలతో ఆదేశాలు సవరించిన ప్రభుత్వం

అమరావతి,జనవరి10ఆంధ్ర ప్రగతి : సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి తెలుగు సినిమాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' థియేటర్‌లో సందడి చేస్తుండగా, బాలకృష్ణ 'డాకు మహారాజ్' జనక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న విడుదల కానున్నాయి. ఈ క్రమంలో అదనపు షోలపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఈ మేరకు మెమో విడుదల చేసింది. 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి వివరణ ఇచ్చింది. ఈ నెల 4న ఇచ్చిన మెమో కేవలం టికెట్ ధరలకు సంబంధించింది మాత్రమేనని స్పష్టం చేసింది. సరైన పోలీసు భద్రత లేకుండా థియేటర్లకు వచ్చే జనాన్ని నియంత్రించటం కష్టమని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు అదనపు షోలకు అనుమతి నిరాకరించింది. ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఐదు ప్రదర్శనల్లోనే ఒకటి బెనిఫిట్ షోగా నిర్వహించుకోవచ్చని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, నగర పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా జారీ చేసిన మెమోతో ఇటు 'గేమ్ ఛేంజర్', అటు 'డాకు మహారాజ్'తో పాటు, 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలకు ఉదయం 4గంటల షో ప్రదర్శించడానికి అనుమతి లేదు. అంటే ఆరో షో రద్దయినట్లే. జనవరి 12న విడుదల కానున్న 'డాకు మహారాజ్' ఏపీలో కొన్ని చోట్ల ఉదయం 4గంటల షోకు టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉంచారు. మరి ఆ షోల పరిస్థితి ఏంటనేది ప్రస్తుతం ప్రశ్నార్థకం. తాజా ఉత్తర్వుల ప్రకారం ఐదు షోలను మాత్రమే ప్రదర్శించనున్నారు. తాజా నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై కచ్చితంగా ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఌ

# సొంతూళ్లకు పయనం... టోల్‌గేట్ల వద్ద రద్దీ

అమరావతి,జనవరి10ఆంధ్ర ప్రగతి :
సంక్రాంతి పర్వదినం కోసం హైదరాబాద్ వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు! తమ తమ సొంతిళ్లల్లో కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడానికి నగరవాసులు పట్నాన్ని ఖాళీ చేస్తున్నారు! బస్సులు, రైళ్లు, విమానాలు, సొంత వాహనాల్లో పండుగ కోసం సొంతూళ్లకు బయలుదేరారు. చాలామంది కార్లు, ఇతర వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. తెలంగాణలో రేపటి నుంచి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో చాలామంది ఈరోజే కార్లు, ఇతర వాహనాల్లో తమ తమ గ్రామాలకు బయలుదేరారు. పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాలు బారులు తీరాయి. ఈటోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు వెళ్లే మార్గంలో సాధారణంగా 8 టోల్ బూత్‌లు తెరిచి ఉంటాయి. సంక్రాంతి కోసం వాహనాలు బారులు తీరిన నేపథ్యంలో మరో రెండు బూత్‌లను తెరిచారు. పంతంగి టోల్ గేట్ వద్ద పదుల సంఖ్యలో పోలీసులు పని చేస్తున్నారు. చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ లేకపోవడంతో ఇక్కడ కూడా ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అంతరాయం కలగకుండా విధులు నిర్వహిస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10: వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని నేడు నంద్యాల పట్టణ పరిధిలోని సంజీవనగర్ గేట్ రామాలయంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ని , గుడిపాటి గడ్డ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ వైకుంఠ ఏకాదశి అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అలాంటి వారికి దేవుని కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉంటాయన్నారు. అలాగే ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్ఎండి ఫయాజ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించే స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవనగర్ గేట్ రామాలయం నందు భగవత్ సేవా సమాజ్ ప్రెసిడెంట్ సూరయ్య, మధు, శ్రీనివాసులు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, కామిని మల్లికార్జున, బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, ఉప్పరి సురేష్ కుమార్, అశోక్ కుమార్, మారుతి ప్రసాద్ , గుడిపాటి గడ్డ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు, చిన్నంశెట్టి శ్రీనివాసులు, బోయ రామకృష్ణ , మిడత మురళి, మిడత పురుషోత్తం, మెగా నాగరాజు , సింహాద్రి సురేష్ బాబు, దండే నాగరాజు, పాపిశెట్టి మధు, గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా జనవరి 10: సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని , అప్పుడే భారతీయ సంస్కృతియొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి



వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్,



సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దాదా బ్రదర్స్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా జన్మదిన వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10: నంద్యాల జిల్లా దాదాబ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 10 మంది నిరుపేద కుటుంబాలకు 25 కేజీల బియ్యం ప్యాకెట్ ఇవ్వడం జరిగింది గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ మహిళలకు పేషెంట్లకు బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ విజయ బ్లడ్ సెంటర్ నందు రక్తదాన శిబిరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దాదాబ్రదర్స్ మాట్లాడుతూ..మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ, రాజకీయ రంగంలో గొప్ప వ్యక్తిగా, కులం మతం పార్టీ భేదాలులేకుండా శిల్పా సేవా



సమితిని ప్రారంభించి, వివిధ రంగాలలో వేలాదిమంది నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. రాజకీయంలో గెలుపు ఓటములకు అతీతంగా శిల్పా సేవా సమితి ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు.



ఎటువంటి సామాజిక సేవ రాజకీయ దురంధరుడైన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జీవితం యువతకు అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారి అడుగుజాడల్లో నడవాలని భవిష్యత్తులో దాదాబ్రదర్స్ మరెన్నో సేవా కార్యక్రమాలు ఇలా ఇలాగే కొనసాగిస్తాముఅనితెలిపారు.

## ఒలంపియాడ్ పరీక్ష లో ప్రతిభ కనబరిచిన శాంతినికేతన్ విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 10: నంద్యాల క్రాంతినగర్ నందలి శ్రీ శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు రామానుజన్ సైన్స్ మహోత్సవం సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. 7వ తరగతి విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించగా, 8వ తరగతి విద్యార్థి హరిచరణ్ 3వ ర్యాంక్ సాధించారు. వీరి విజయాలను గమనించి, పాఠశాల చైర్మన్ సుధాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా, ఆయన వారికి మెమెంటోలను మరియు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు



తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రశంసనీయమని సుధాకర్ గారు పేర్కొన్నారు. ఈ ఘనత పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించడానికి ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ విజయాలు విద్యార్థుల సైన్స్ విషయానికి గల ఆసక్తిని, పట్టుదలతో సాధించగల సామర్థ్యాన్ని రుజువు చేస్తున్నాయి.

## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుంటే మంత్రి ఇంటిని ముట్టడిస్తాం

### -ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరు పేదలతో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్మాణానికి హౌసింగ్ లోన్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగింది అని అన్నారు. మన నంద్యాల జిల్లాలో నవంబర్ 18 వ తారీఖున అన్ని మండల గ్రామాల సచివాలయంలో ఇల్లు లేని నిరు పేదలతో వ్యక్తిగత అర్జీలను ఇప్పించడం జరిగింది.




రెండవ విడత మండల తహసిల్దార్ కార్యాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలతో ధర్నా నిర్వహించడం జరుగుతుంది. తరువాత జిల్లావ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర బాధితులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ ఉద్యమాలకు ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే పేద ప్రజల కోసం నంద్యాలలో మంత్రి ఇల్లును ముట్టడిస్తామని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల టౌన్ లో ఇల్లు లేని



నిరుపేదలతో ఈరోజు 300 మందితో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ రామ సంజీవయ్య కు అర్జీలను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శులు ఎం హబీబ్ బేగ్ షేక్షా వలి సాల మద్దిలేటి మద్దయ్య హుస్సేన్ సా నారాయణమ్మ చాంద్ భాష కిట్టు శ్రీనివాసులు సిద్ధిక్ హుస్సేన్నామా భాష శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 10: నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలను శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పెద్దిరెడ్డి పద్మా రెడ్డి డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో సుమారు 200 మంది పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు ఎంతో ముఖ్యమని, రైతులు ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. ఈ సంక్రాంతి రోజున ఇంటి ముంగిళ్ళలో ముగ్గులతో అందంగా అలంకరించుకుంటారని అన్నారు. ముగ్గులే సంక్రాంతికి పండుగకు ప్రత్యేకత అని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు వేసిన ముగ్గులను జడ్జి లలితా సరస్వతి పర్యవేక్షించి విజేతలను నిర్ణయించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయిలను బహుమతులు అందజేశారు.



# మాజీ సైనికుని ప్రాణాలు తీసిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10: నంద్యాలలో మున్సిపల్ అధికారులు మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ ప్రాణాలు తీశారు వారిని వెంటనే సస్పెండ్ చేసి డెవలత్ ఖాన్ కుటుంబానికి నష్టపరిహారము కోటి రూపాయలు చెల్లించాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి డిమాండ్ చేశారు. మాజీ సైనికులకు ఇంటి పన్ను మినహాయింపు అనేక సంవత్సరాల నుండి ఉన్నది ఇక్కడ కూడా అమలు చేయమని కోరగా మున్సిపల్ కౌన్సిల్లో ఆమోదించారు. కానీ మున్సిపల్ రెవిన్యూ అధికారులు లంచం లేనిదే పని చేయని విధంగా అతని మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారు. ఈ సమయంలోనే అవినీతి అక్రమాలకు రారాజు అయినా మున్సిపల్ కమిషనర్ అవినీతిపై విచారణ కోసం వచ్చిన ఉన్నత అధికారి మున్సిపల్ ఆఫీస్ లో వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకుని వెళ్లాలని బాధపడుతూ కంగారుతో కేక్ చేయడం వలన చనిపోవడం జరిగింది దీనికి మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ అధికారులు పూర్తి బాధ్యత వారిది కావున వారిపై వెంటనే మైనార్టీ శాఖ న్యాయ శాఖ మంత్రి ఫారుక్ మున్సిపల్ శాఖ మంత్రి తో మాట్లాడి మైనార్టీ సోదరులు మరియు దేశ రక్షణ కోసం ప్రాణాలను సహితం లెక్కచేయకుండా పనిచేసిన రిటైర్డ్ సైనికుడు ఇటువంటి వారికి న్యాయం చేయకపోతే న్యాయశాఖ మంత్రి మైనార్టీ శాఖ మంత్రి పూర్తిగా చెడ్డ పేరు రాక తప్పదు, రాష్ట్రం ముఖ్యమంత్రి మా ప్రభుత్వంలో పేద ప్రజలకు ముస్లింలకు అండగా ఉంటామని, అవినీతిని అరికట్టుతామని సైనికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని అందరికీ కమ్మని మాటలు చెబుతున్నారు. కానీ నంద్యాలలో మున్సిపాలిటీ అధికారులపై ఎటువంటి కమ్మని మాటలు పనిచేయడం లేదు వీరి వల్ల చాలామంది నష్టపోతున్నారు. కావున మున్సిపల్ కమిషనర్ ను,



రెవెన్యూ అధికారులను అరెస్టు చేసి వారినీ ఉద్యోగాల నుండి తొలగించి మాజీ సైనికుడు ముస్లిం సోదరుడు దౌలత్ ఖాన్ కు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ ముస్తక్ మౌలానా అహ్మద్ ఇంటి ఏరియాలో దూలఖాన్ ఉన్నాడు నంద్యాల్లో మున్సిపల్ చైర్మన్ మైనార్టీ ఎమ్మెల్యే మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మైనార్టీ కానీ మైనార్టీలకు మోసం జరుగుతుంది తప్ప న్యాయం జరగడం లేదు ఇప్పటికైనా న్యాయం చేయండి అబ్దుల్ సలాం మరణంలో న్యాయం చేయలేకపోయినారు, ఇప్పటికైనా చేయండి లేకుంటే సీరియస్ పరిణామాలు ఉంటాయని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి శిల్పా జన్మదిన వేడుకలు






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 10:
నంద్యాలలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం లో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా పాల్గొన్నారు.ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ.. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ, రాజకీయ రంగంలో గొప్ప వ్యక్తిగా అందరికీ ఆదర్శనీయుడుగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు. స్వశక్తితో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని, అలాగే రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శప్రాయుడిగా గెలిచారని అన్నారు. రాష్ట్ర రాజకీయ రంగంలో తనదైన ముద్రను వేసుకున్న నేత అని పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయానికి శిల్ప మోహన్ రెడ్డి చిరునామాగా నిలిచారని అన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తన వంతు సేవను అందించాలన్న సమున్నత ఆశయాలతో శిల్పా సేవా సమితిని ప్రారంభించి, వివిధ



రంగాలలో వేలాదిమంది నిరుద్యోగులకు, యువతకు ఉపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. రాజకీయంలో గెలుపు ఓటములకు అతీతంగా శిల్పా సేవా సమితి ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఎటువంటి సామాజిక సేవ రాజకీయ దురంధరుడైన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జీవితం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, నంద్యాల డిస్ట్రిక్ట్ వైయస్సార్ జనరల్ సెక్రెటరీ ఆర్గనైజర్స్ ,దేవనగర్ బాషా, హరి, వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ లివింగ్ ప్రెసిడెంట్ టివై శివయ్య, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, మరియు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్ ,షాదిక్ బాషా, కృష్ణమోహన్, విజయభాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, సమ్మద్, కలాం భాష, ఆరిఫ్ నాయక్ ,కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం , సలాం ముల్ల,వైసిపి నాయకులు నెరవాటి సత్యనారాయణ, సుబ్బ లక్ష్మయ్య, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, పున్న శేషయ్య, కిరణ్ కుమార్, సుబ్బరాయుడు ,ఎద్దు రవి, దండే సుధాకర్ ,చింత శ్రీనివాసులు, కాల్వ నాగరాజు, రామచంద్రుడు ,శ్రీరాములు,జాకీర్ హుస్సేన్, రహంతుల్లా, జలీల్, జంబులయ్య, కాసిం, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్,గన్ని కరీం,మహబూబ్ బాషా ,సోహెల్ రానా, సత్యం మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి పూజల్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 10:
నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామీ ఆలయంలో శుక్రవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించి, శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. ఎంతో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజు ధనుర్మాస పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు , పూజారులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ మర్యాదలతో సాధర స్వాగతం పలికి విశేష పూజల అనంతరం తీర్థ ప్రసాదం అందించి సన్మానం చేశారు.

# గోకులం షెడ్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 10:
పశుపోషణ, వాటి అభివృద్ధికి గోకులం షెడ్లు ఎంతో ఉపయోగపడతాయని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి గ్రామాల్లో శుక్రవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గోకులం షెడ్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గోకులం షెడ్లు ఎంతో ఉపయోగం అన్నారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి, పశుసంపద పెరిగేందుకు, పశువుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేసేందుకు సబ్సిడీ అందించి గోకులం షెడ్లు అర్హులకు మంజూరు చేస్తుందన్నారు. అర్హులు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకొని గోకులం షెడ్ల ద్వారా పశువులను సంరక్షణ చేసుకోవాలని ఎంపీ శబరి కోరారు.

# శ్రీశైలం జలాశయంలో 21 లక్షల చేప పిల్లలు వదిలిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది.**





ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 10:
నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో శుక్రవారం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం జలాశయంలో చేపపిల్లల సీడ్ ను వదలారు.
ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, "మత్స్యకారుల ఆర్థిక ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని. టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి నూతన పథకాలు ప్రవేశపెడుతూ, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మన్ బియన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం జలవనరుల సమర్థ వినియోగంతో పాటు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడంలో దోహదపడుతుందన్నారు.
కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవ రెడ్డి , డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసర్ శ్యామల, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంధ్యారాణి, పగిదాల ఎంపీడీవో సుమిత్రమ్మ , నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.
మత్స్య సంపద పెంపొందించడం, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులతో కూడిన మార్పులు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా మత్స్యశాఖ చర్యలు చేపడుతున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలి

**-ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి.**



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 10: మహానంది మండలంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే సిపిఐ గా భూ పోరాటం చేసి ఇళ్ల స్థలాలు పంచుతం,మహానంది మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులను హెచ్చరించిన,సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అర్హులైన నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహానంది మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ అధికారికి సిపిఐ ఆధ్వర్యంలో అర్జీదారులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ్, తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు మహేశ్వరమ్మ,బుక్కాపురం సిపిఐ శాఖ కార్యదర్శి రామేశ్వరయ్య, బాషా, జమాల్ బాషా,అర్జీ దారులు బిబి,జమాల్ బి, లక్ష్మయ, తిరుపాలు, నరసింహులు, దస్తగిరి,సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన దీక్ష

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 10:
నంద్యాల మునిసిపాలిటి డిస్ట్రిబ్యుషన్, వాటర్ వర్క్స్, పంప్ హౌస్లు %ఽ% ఫిల్టర్ బెడ్స్, స్ట్రీట్ లైటింగ్ మరియు ఇతర విభాగములలో పనిచేయుచున్న కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారము కొరకు మునిసిపల్ ఆఫీసు వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, నాయకులు, రామకృష్ణ, ఆదాము, రామాంజనేయులు, బసవయ్య,మురళి, బాలదుర్గన్న వీరితో పాటు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు 100 మందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో 21 రోజుల సమ్మె సందర్భంగా అధికారంలోకి రాకముందు టిడిపి నాయకులు అన్ని రకాల సమస్యలను ప్రస్తుత సీఎం, డిప్యూటీ సీఎం లతో సహా టిడిపి ప్రభుత్వం వస్తే నెరవేరుస్తుందని హామీలు ఇచ్చారని, దాదాపు ఏడు నెలలు కావస్తున్న ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, ముఖ్యంగా కనీస వేతనం 26000 అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, శానిటేషన్ కార్మికులతో సమానమైన వేతనాలు అందరికీ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్త సమస్యలను రాష్ట్ర మైనార్టీ శాఖ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిష్కారం చేయడంతో పాటు ఈ క్రింద తెలుపబడిన నంద్యాల మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను మున్సిపల్



ఇంజనీర్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న నాన్ పి. హెచ్. అవుట్సోర్సింగ్ కార్మికులందరికి జి.ఓ.యం.యస్.నెం.36 ప్రకారం పి.హెచ్. కార్మికులకు యిచ్చే విధంగా వేతనములు రూ.21000 లు చెల్లించాలని,జి.ఓ.నెం.7, తేది: 17-1-2022 ప్రకారం కనీస విద్యా అర్హత మరియు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత కలిగిన ఔట్ డోర్ సిబ్బంది అయిన నాన్ పి. హెచ్, వాటర్ వర్క్స్ %ఽ% స్ట్రీట్ లైటింగ్ కార్మికులందరికి కంప్యూటర్ ఆపరేటర్లకు యిచ్చిన విధముగా స్కిల్ మరియు సెమి స్కిల్ వేతనములు తుంగలో తొక్కకుండా ఇప్పించాలని,వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాల్వ్ ఆపరేటర్లందరికి ప్రత్యేక అలవెన్సులు చెల్లించాలని,మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని,బి. తులసిరామ్ మద్దు, పి.బసవయ్య మరియు పి. రాజశేఖర్ చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగము ఇప్పించగలరని కోరారు.

# రియల్‌ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి

## : రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ




విజయవాడ, అమరావతి,జనవరి10ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. భవన నిర్మాణాలు, లే అవుట్లు అనుమతులను సులభతరం చేస్తూ జీవోలు జారీ చేశామని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సరళమైన నిబంధనలు రూపొందించామని తెలిపారు. లే అవుట్‌లలో రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించామన్నారు. 15 మీటర్లలోపు భవనాలు నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా లైసెన్సెడ్ సర్వేయర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నామని, ప్రాపర్టీ షోలో నిర్వహణ ద్వారా కొనుగోలుదారులకు అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో సమావేశం అవుతానని, ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కాగా భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి నిబంధనలను సులభతరం చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకువచ్చామని అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ చేశామని అన్నారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశామని చెప్పారు. 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లు తొలగిస్తూ జీవో జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీ.సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించినట్లు చెప్పారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశామన్నారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సులభం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకోనుందని మంత్రి నారాయణ ప్రకటించారు.

# టీటీడీ, ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాట

## : భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతి,జనవరి10ఆంధ్ర ప్రగతి : తొక్కిసలాట ఘటనకు టీటీడీ, ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నెలరోజులుగా వైకుంఠ ఏకాదశి పేరుతో సమీక్షలు నిర్వహించారే తప్పా ఆచరణలో తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. టీటీడీలో పనిచేసే వారు తక్కువయ్యారని పర్యవేక్షించేవారు ఎక్కువ అయ్యారని అన్నారు. దర్శనాలకు సంబంధించిన అంశం పూర్తిగా తిరుమల అడిషనల్ ఈవో వెంకన్నకు సంబంధించిందని ఆయనకు చంద్రబాబు సేవ తప్ప భక్తుల సేవ కనబడటంలేదని విమర్శించారు. ఈ ఘటనలో అడిషన్ ఈవో వెంకన్నచౌదరితో పాటు ఎస్పీ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఈవోను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానని చెప్పిన పవనానంద స్వామి దీనిపై మాట్లాడాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోహిత్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన ఉండాలి : పురందేశ్వరి



పశ్చిమగోదావరి,జనవరి10ఆంధ్ర ప్రగతి : : చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పురందరేశ్వరి హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ గావించారు. భోగి మంటలు వెలిగించి విద్యార్థులతో సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమగ్రమంతమైన, వికాసవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. సమాజ పరిస్థితులను తెలుసుకునే విధంగా విద్యాబోధన ఉండాలని చెప్పారు. చదువు అంటే పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు , ర్యాంక్స్ మెడల్స్‌కే పరిమితం కాకూడదని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను దూరం చేసే శక్తి చదువుకే ఉందని దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు.ం

# ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు

**రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల**

**విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ**

**మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య**

**మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల**





ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు.

# వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూత



అమరావతి,జనవరి10ఆంధ్ర ప్రగతి : వైసీపీ నేత, వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వైసీపీ అధినేత జగన్ కు అభిషేక్ రెడ్డి బంధువు అవుతారు. అభిషేక్ రెడ్డి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు పులివెందులకు తరలిస్తున్నారు. పులివెందులలో ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అంత్యక్రియల్లో జగన్, ఆయన భార్య భారతి పాల్గొననున్నారు.

# ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం

## : ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**రాష్ట్ర ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు**

**తిరుపతి ఘటన చాలా బాధించింది**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి**

**ఘటన జరిగినప్పుడు ఒక గేటు తెరవబోయి మరో గేటు తెరిచారు**

**సీఎం చంద్రబాబు రూ. 2 లక్షల కోట్లు సాధించి అభివృద్ధి ఆరంభించారు**

నెల్లూరు, ,జనవరి10ఆంధ్ర ప్రగతి : రాష్ట్ర ప్రజలందరికీ ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలోని అన్ని వైష్ణవ దేవాలయాల్లో పండుగ ఘనంగా జరుగుతోందన్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధని వ్యక్తం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు రూ.2లక్షల కోట్లకుపైగా నిధులు సాధించి, అభివృద్ధిని ఆరంభించారని.. కానీ అందరూ ఆనందంగా ఉన్న సమయంలో ఇలాంటి ఘటన బాధాకరమన్నారు. విషయం తెలిసిన వెంటనే తనతో పాటు సహచర మంత్రులందరూ కలిసి తిరుపతి చేరుకుని మృతుల కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూశామన్నారు. మృతుల్లో నలుగురు ఏపీ, ఒకరు తమిళనాడు, మరొకరు కేరళకు చెందినవారు ఉన్నారని తెలిపారు. అలాగే గాయపడిన 35 మంది స్విమ్స్‌కు తరలించి చికిత్స అందజేశారని తెలిపారు. ఓ మహిళ అస్వస్థతకు గురికావడంతో ఆవిడను తీసుకొచ్చే క్రమంలో ఒక గేటును తెరవబోయి.. మరోగేటును తెరవడంతో భక్తులు ఒకేసారి దూసుకురావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు క్షతగాత్రులు చెప్పారన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో డీఎస్పీ స్థాయి అధికారి అక్కడ లేరని అన్నారు. వైకుంఠ ద్వార టోకెన్ల కోసం తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లను ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ జరగలేదన్నారు. గత ప్రభుత్వ ఆనవాయితీలను ఎందుకు అనుసరించారని సీఎం చంద్రబాబు కూడా సీరియస్ అయ్యారని తెలిపారు. గాయపడిన వారిని సీఎం పరామర్శించారని.. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారన్నారు. అలాగే... మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చెప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. గాయాలైన వారు స్వామి దర్శనం చేసుకుని వెళతామని చెప్పడం సీఎంను కదిలించిందని.. అందుకే వారిని.. వారితో పాటు వచ్చిన వారందరికీ స్వామి దర్శన ఏర్పాట్లు చేయమని ఆదేశించారన్నారు. ఘటన పట్ల



అందరూ చింతిస్తూ.. అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని.. సలహాలు ఇవ్వాలని కోరామన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీ హోదా లేని మాజీ సీఎం జగన్ పరామర్శకు వచ్చినప్పుడు ఆసుపత్రిలో అహంకార దర్పాణ్ని ప్రదర్శించారని మండిపడ్డారు. నేతలు, కార్యకర్తలను వందల సంఖ్యలో వెంట పెట్టుకుని లోనికి వెళ్లారన్నారు. డాక్టర్లు వారిస్తున్నా వినలేదని.. ఐసీయూ నిబంధనలు ఏమిటో జగన్‌కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. సీఎం కంటే అధికంగా జగన్‌కు భద్రత ఏర్పాటు చేశారని... నేతలు, కార్యకర్తలు.. డాక్టర్లు, సిబ్బందిని నెట్టుకుంటూ వెళ్లారని... పేషెంట్లకు పెట్టిన సెలైన్లు, స్టాండ్లు తోసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ వచ్చిన సమయంలో 18 మంది ఉన్నారు. జగన్‌కు దుష్టచతుష్టయం టీం ఉంది. ఆ నలుగురే టీటీడీని భ్రష్టుపట్టించారు. వారిలో ఒకరు 18 మందికి కవర్లు ఇచ్చి... ప్రభుత్వం, టీడీపీ, సీఎంపై విమర్శలు చేయమన్నారు. సీసీ కెమెరాల్లో తెల్లకవర్లు ఇచ్చిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. ఏమి సంస్కృతి మీది?... మృగాల మధ్య బతకాల్సిన వారు జనంలో తిరుగుతున్నారు. శవాల మీద పేలాలు ఏరుకోవడానికి తయారయ్యారు. సమాజానికి దూరంగా ఉండమని ప్రజలు బుద్ధి చెప్పినా... ఇంకా బుద్ధి రాలేదు" అంటూ మంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల్లో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. వైసీపీ నేతలకు సనాతన ధర్మం తెలియదని... ఆగమ శాస్త్ర నిబంధనలని పాటించిన పాపన పోలేదన్నారు. వేదపండితులను మరిచిపోయారని... నిగమ, అగమ సంప్రదాయాలు మరిచిపోయారని.. మేకవన్నె పులులు మాదిరిగా తయారయ్యారని వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాదాయశాఖ అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆధ్యాత్మక చింతనే పరమావధిగా, అన్ని ఆలయాల్లో పూజాధి కార్యక్రమాలతో సహా అన్నీ పండితుల నిర్ణయం ప్రకారమే జరగాలని ఆదేశించిందన్నారు. మైకు సెట్లలో భగవంతుడి నామస్మరణ జరిగేలా చూస్తున్నామన్నారు. నవరాత్రి ఉత్సవాలన్ని అత్యంత వైభవంగా జరిపామని.. కనకదుర్గాదేవి ఆలయంలో మూలా నక్షత్రం రోజున సీఎం కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారన్నారు. భక్తులందరికీ మినరల్ వాటర్, ఆహారం అందించామని.. భక్తులందరికీ దర్శనం అందేలా చూశామని తెలిపారు. కన్యకాపరమేశ్వరికి ప్రభుత్వమే చీరాసారెలు అందించాలని ఆదేశిలిచ్చామన్నారు. ఆదాయం తక్కువ ఉండే 50 వేల ఆలయాలకు దూపదీప నైవేద్యాల కోసం నెలకు రూ.10 వేలు ఇస్తున్నామని... 6 వేల మంది యువ వేదపండితులకు రూ.3వేలు చొప్పున ఇస్తున్నామన్నారు. ఆలయాల్లో త్వరలోనే వేదపండితులను నియమిస్తామని వెల్లడించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణ, నాయిబ్రాహ్మణలకు ఖచ్చితంగా అవకాశమివ్వాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ ఆలయాల్లో అర్చకుల గౌరవ వేతనం రూ.10 వేలు నుంచి రూ.15 వేలుకు పెంచామని.. ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత పెంచామన్నారు. తిరుపతి ఘటనపై విచారణ వేగవంతంగా సాగుతోందన్నారు. ప్రతిపక్ష నాయకుడు నరం లేని నాలుక తీరున మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. "నెయ్యి గురించి మాట్లాడుతున్నారు.. ప్రసాదాలని భ్రష్టుపట్టించిందే జగన్. మేము నెయ్యి వ్యవహారాన్ని బయటపెట్టాం. ప్రసాదాలు, అన్నప్రసాదాలు బాగున్నాయని భక్తులు స్వయానా సీఎంకి చెప్పడం సహించలేకున్నారు. దుష్టచతుష్టయంలో ఒక్కొక్కరికీ ఒక్కో చరిత్ర ఉంది. మా ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మీకెప్పుడూ రాదు, రానివ్వం కూడా" అని మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 11 జనవరి 2025

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

## వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

### తిరుమలలో శోభాయమానంగా పుష్పాలకంకరణ
### స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు







తిరుమల,,జనవరి10ఆంధ్ర ప్రగతి :
తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను తితిదే ప్రారంభించింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయంతోపాటు తిరుమల అంతంటా 14 టన్నుల పుష్పాలు, 1.5 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో తోరణాలు, పుష్ప అలంకరణను తితిదే ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసింది. ఆలయ సమీపంలోని వైకుంఠంలో మహలక్ష్మి, విష్ణు అవతారాలతో ఏర్పాటు చేసిన నమూనా భక్తులను ఆకట్టుకుంటోంది. పలు రకాల పుష్పాలు, పండ్లతో ఏర్పాటు చేసిన వైకుంఠం నమూనా భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. తిరుమలలో ఇలా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణతో పాటు పూల మరిమళం భక్తులను ఆకట్టుకుంటోంది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇకపోతే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారు స్వర్ణరథంపై మాడవీధుల్లో ఊరేగారు. గోవిందనామ స్మరణలు మార్మోగాయి. భక్తులు స్వామి రథాన్ని తిలకించి పులకించి పోయారు. స్వామిని చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల దివ్యక్షేత్రం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది. రాజకీయ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ వేంకటేశ్వరస్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం తెల్లవారుజాము నుంచే ప్రారంభం కాగా ముందుగా వీఐపీలకు దర్శనం కల్పించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి టోకెన్లు గల భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకుటుంబ సభ్యులు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ), ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.రు.






## విజయవాడ రహదారిలో రోడ్డు మరమ్మత్తులు

### వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సిందే - హెచ్చరించిన పోలీసు, ఎన్‌హెచ్ఏ అధికారులు

అమరావతి,జనవరి10ఆంధ్ర ప్రగతి :
సంక్రాంతి పండగ సమయంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు ఒకదాని వెనుక ఒకటి వరుస కడతాయి. ప్రస్తుతం దారి పొడవునా మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఎల్బీనగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వరకు ఆరు వరుసల విస్తరణ పనులు.. దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు బ్లాక్‌స్పాట్స్‌లో అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. డ్రైవింగ్‌లో చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు సంభవించడంతోపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు జాగ్రత్తగా వెల్లాలని సూచించారు. చాలాచోట్ల పనులు




జరుగుతున్నందున వాహనాలను అప్రమత్తంగా నడపాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు. ఇనామ్‌గూడ వద్ద అండర్‌పాస్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పండక్కి వెళ్లే వాహనాలతో ఇక్కడ ట్రాఫిక్‌జామ్ అయ్యే అవకాశముందని, వంతెన మీద మట్టి రోడ్డుపై రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు చెప్పారు. అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ బస్టాప్‌ల వద్ద విస్తరణ చేపట్టకపోవడంతో ఆయాచోట్ల ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తే అవకాశముంది. మరోవైపు దండుమల్కాపురం నుంచి నందిగామ మధ్య తరచూ ప్రమాదాలు జరిగే 17 ప్రాంతాల్లో మరమ్మతు పనులు నడుస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో వాహనదారులు నిదానంగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ పనులు జరిగే చౌటుప్పల్, చిట్యాల తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. నిరుడు సంక్రాంతికి చౌటుప్పల్‌లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. గుత్తేదారుతో మాట్లాడి సర్వీసు రోడ్డులో రాకపోకలకు ఆటంకం లేకుండా చూస్తామన్నారు.

## ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం

### ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం

హైదరాబాద్,జనవరి10ఆంధ్ర ప్రగతి :
ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదీవాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## తిరుమల ఘటనలో ఎవ్వరినీ ఉపేక్షించం

### నేడు మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ
### తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం

తిరుమల,,జనవరి10ఆంధ్ర ప్రగతి :
వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బాధ్యులను ఉపేక్షించే ప్రసక్తే లేదని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం తిరుమల అన్నమయ్య భవన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ సమావేశం వివరాలను వెల్లడించారు.



'తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన దురదృష్టకరం. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని మా దృష్టికి వచ్చింది. ఘటనపై ఇప్పటికే సీఎం న్యాయవిచారణకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా చూస్తాం అని అన్నారు. అయితే ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా అన్న అనుమానాలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశాం. శనివారం ఉదయం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేస్తాం. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇస్తాం. క్షమాపణ చెప్పడంలో తప్పులేదు. క్షమాపణ చెప్పినంత మాత్రాన చనిపోయిన వాళ్లు తిరిగిరారు. ఎవరో ఏదో మాట్లాడారని వాటన్నింటికీ స్పందించాల్సిన అవసరం లేదు. తప్పిదం జరిగింది.. ఎలా జరిగింది అనేది విచారణలో తేలుతుంది. విచారణ త్వరగా పూర్తి చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్తాం. ఆ తర్వాతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని నాయుడు తెలిపారు.

## యూట్యూబర్ ఫన్‌బకెట్ భార్గవ్‌కు 20 ఏళ్ల జైలు

### విశాఖ పోక్సో కోర్టు సంచలన తీర్పు

విశాఖపట్నం,జనవరి10ఆంధ్ర ప్రగతి :
: విశాఖపట్నం ప్రత్యేక పోక్సో కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. టిక్‌టాక్, యూట్యూబ్ ద్వారా ప్రాచుర్యం పొందిన యువకుడు 'ఫన్ బకెట్' భార్గవ్‌కు 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. 14 ఏళ్ల బాలికపై లైంగిక దాడి చేశాడన్న ఆరోపణలతో భార్గవ్ అరెస్టయిన



సంగతి తెలిసిందే. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు బాధిత బాలికతో టిక్‌టాక్ వీడియోలు చేస్తూ, ఆమెను బెదిరించి, పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అమానుష చర్య కారణంగా బాలిక గర్భం దాల్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. విశాఖ నగర మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీ డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించారు. ఛార్జ్‌షీట్‌తో పాటు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాలను పరిశీలించిన విశాఖపట్నం ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షను విధించడంతో పాటు, బాధిత బాలికకు నష్టపరిహారంగా రూ.4 లక్షలు చెల్లించాలంటూ ఆదేశించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక




# సాయికుమార్ నాలుగు సింహాలు కాదు...
# 50 ఏళ్ల ప్రస్థానం






సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు. సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా 1975లో జనవరి 9న రిలీజ్ అయింది. అంటే నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్ గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్ ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జై లవకుశ, రాజా ది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకు గాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్-టీవీ 9 అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్.

## 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్ బాలయ్య అరాచకం అంతే..!




నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన 'డాకు మహారాజ్' సినిమా నుంచి మరో ట్రైలర్ విడుదలైంది. ప్రేక్షకుల్లో మరింత ఉత్తేజాన్ని నింపేందుకు రిలీజ్ ట్రైలర్ పేరిట మరో వీడియోను మేకర్స్ విడుదల చేశారు. బాలయ్య యాక్షన్, బీజీఎం, డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే విడుదలైన మొదటి ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసిన చిత్రం యూనిట్.. తాజాగా విడుదలైన రిలీజ్ ట్రైలర్‌తో మరింత హైప్‌ను క్రియేట్ చేశాయి. కాగా, ఆదివారం నాడు (ఈ నెల 12న) ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. తమన్ మ్యూజిక్ అందించిన ఈ మూవీని సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించారు. బాలకృష్ణ సరసన శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్, ఊర్వశి రౌతేలా హీరోయిన్లుగా నటించారు.ఇక అనంతపురంలో గురువారం జరగాల్సిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్.. తిరుపతి దుర్ఘటన నేపథ్యంలో రద్దు అయిన విషయం తెలిసిందే. దాంతో ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ హోటల్ లో ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు మేకర్స్.



## ఒక్క హీరోయిన్ కోసం ఇద్దరు హీరోల సీరియస్ లవ్ వార్..!

ఈమధ్య కాలంలో వెండి తెరపై ప్రేమ కథలు రావడం చాలా అరుదుగా మారింది. ముఖ్యంగా స్టార్ హీరోలు పూర్తి యాక్షన్ సినిమాలు చేస్తున్న నేపథ్యంలో లవ్ మూవీస్ కొరత ఏర్పడింది. గతంలో ఎక్కువగా వచ్చిన ట్రై యాంగిల్ లవ్ స్టోరీ సినిమాలు అసలు కనిపించడం లేదు. ఆ గ్యాప్‌ను ఫిల్ చేయడానికి బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ప్రస్తుతం రూపొందిస్తున్న భారీ లవ్ అండ్ యాక్షన్ మూవీ 'లవ్ అండ్ వార్'. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ సినిమాను విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ట్రై యాంగిల్ లవ్ స్టోరీ మూవీలో రణబీర్ కపూర్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ప్రస్తుతం రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ మధ్య సాగే అతి పెద్ద యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుపుతున్నారు. ఇద్దరు హీరోల మధ్య సాగే ఈ లవ్ వార్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తనదైన మార్క్‌తో ఈ యాక్షన్ సీన్స్‌ను రూపొందిస్తున్నాడట. భారీ మొత్తంలో ఈ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణకు ఖర్చు చేస్తున్నారు అని సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు సంజయ్ లీలా భన్సాలీ ఎక్కువగా పీరియాడిక్ డ్రామా, యాక్షన్ డ్రామా సినిమాలు చేశాడు. కానీ మొదటి సారి ఒక ట్రై యాంగిల్ లవ్ స్టోరీతో రాబోతున్నాడు. కథలో ఉండే ట్విస్ట్‌లతో పాటు దర్శకుడు చూపించే స్క్రీన్ ప్లేతో సినిమా సూపర్ హిట్ కావడం ఖాయం అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. లవ్ అండ్ వార్ టైటిల్‌లోనే కథను సగానికి పైగా చెప్పేశాడు. సినిమాలో ప్రేమ ఉంటుంది.. ఆ ప్రేమ కోసం వార్ జరుగనుందని క్లియర్‌గా ఉంది. కనుక లవ్ సీన్స్‌తో పాటు సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్ మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు అత్యంత కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. రణబీర్ కపూర్, ఆలియా భట్ జంటగా నటించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఈ సినిమాకు ఎలాంటి స్పందన దక్కుతుంది అనేది చూడాలి. ఈ సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్‌ల పాత్రలు ఎలా ఉంటాయి, వారి మధ్య సంబంధం ఏ విధంగా ఉంటుంది అనే విషయాలు తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడం కోసం సంజయ్ లీలా భన్సాలీ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. మార్చి 20, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో సినిమా షూటింగ్ ముగించనున్నారు.




## నేటి నుంచి ఓటీటీలో అల్లరి నరేశ్ 'బచ్చల మల్లి'

%అల్లరి నరేశ్, అమృత అయ్యర్ హీరోహీరోయిన్లుగా నటించిన మాస్ యాక్షన్ మూవీ 'బచ్చల మల్లి' ఓటీటీలోకి వచ్చేసింది. సంక్రాంతి కానుకగా నేటి నుంచి 'ఈటీవీ' విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. సుబ్బు మంగదేవి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 20న రిలీజ్ అయింది. నెల రోజులు కూడా కాకుండానే అప్పుడే ఓటీటీకి వచ్చేసింది.చిన్నప్పటి నుంచి ఎంతో చురుకైన బచ్చల మల్లికి తండ్రి అంటే ఎంతో ఇష్టం. అయితే, తండ్రి తీసుకున్న ఓ నిర్ణయంతో బచ్చల మల్లి చిన్న వయసులోనే చెడు దారి పడతాడు. కాలేజీ చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టి ట్రాక్టర్ నడుపుతుంటాడు. గొడవల్లో దూరుతుంటాడు. ఈ క్రమంలో అతడి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) ప్రవేశిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందనేది ఈ మూవీ కథ.

## మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.